



ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

బహిరంగ సభ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి

- మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 16న నన్నూరు టోల్ ప్లాజా వద్ద జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభ ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్‌బి శాఖ మంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ ఎ.సిరి ఇతర ఉన్నతాధికారులతో ప్రధాని పర్యటన వేళ జిల్లావ్యాప్తంగా ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువగా ట్రాఫిక్ ఉండే ప్రాంతాలను ముందస్తుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతీయ రహదారుల్లో అకస్మాత్తుగా ట్రాఫిక్ స్థంభించిపోయే సమస్యలను అధిగమించేందుకు, ప్రత్యామ్నాయంగా ఎస్కేప్ రోడ్డు మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శ్రీశైలంలో ప్రధాని పర్యటన నేపథ్యంలో, స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీశైలంలో స్థానికంగా రహదారుల మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అవసరమైతే, ఇతర జిల్లాల ఆర్‌అండ్‌బి శాఖ అధికారులను ఉపయోగించుకుని, సమర్థవంతంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

మంత్రి భరత్ పరిశీలన

ఈ నెల 16న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను మంత్రిటీజీ భరత్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ప్రధాన మంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి కృషితో విజయవంతం చేయాలన్నారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు.

ప్రధాని సభ ఏర్పాట్లు పరిశీలన

- నన్నూరు టోల్ ప్లాజా వద్ద సభ వేదిక

ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నన్నూరు గ్రామ శివారులోని టోల్ ప్లాజా వద్ద సభ వేదికను ఏర్పాటు చేశారు. నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్ హిల్స్‌వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, హెలిప్యాడ్ సభా ప్రాంగణం ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పరిశీలించారు. 11 ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ఆ ప్రదేశాలను పరిశీలిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బ్యారికేడింగ్, బహిరంగ సభకు వచ్చేందుకు వీలుగా కనెక్టివిటీ రోడ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్‌అండ్‌బి ఎస్ఇని ఆదేశించారు. మెయిన్‌వెన్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పబ్లిక్ మీటింగ్, పార్కింగ్, హెలిప్యాడ్, అవసరం ఉన్న తదితర ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బహిరంగ సభ ప్రదేశంలో విఐపిల కొరకు 10 పడకల హాస్పిటల్, ప్రజల కొరకు 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానమంత్రి మోడీ పర్యటన ఏర్పాట్లపై సిఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్య నారాయణతో చర్చించారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సిఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆర్ అండ్ బి ఎస్ఇ మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతికళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిపిఒ భాస్కర్, ఐసిడిఎస్ పిడి విజయ పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష

- అడిషనల్ డిజి మధుసూదన్ రెడ్డి

- డ్రోన్ కెమెరా, రూట్ మ్యాప్‌తో పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఈ నెల 16న కర్నూలులో ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై అడిషనల్ డిజి.మధుసుధన్‌రెడ్డి పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. మోడీ పర్యటన ఏర్పాట్లపై కర్నూలు, ఓర్వకల్లు ఎయిర్ పోర్టు దగ్గర ఉన్న ఏరోవన్ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి మొదట గూగుల్ రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తూ ఓర్వకల్లు మండలం, నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ, తదితర ప్రదేశాల గురించి పర్యటన వివరాలను కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌లను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్, బహిరంగ సభ, వాహనాల డైవర్షన్స్‌ల తదితర విషయాల గురించి అడిషనల్ డిజి, ఐజి, డిఐజిలకు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ వివరించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అడిషనల్ డిజి ఆదేశించారు. అడిషనల్ డిజి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కానిస్టేబుల్ స్థాయి నుండి ఆపై స్థాయి అధికారులను మాత్రమే ప్రధాని పర్యటన బందోబస్తు విధులకు కేటాయించాలన్నారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలన్నారు. పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనంతరం ఓర్వకల్లు నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరిలో పర్యటించారు. భద్రత ఏర్పాట్లను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలన చేశారు. ఐజి శ్రీకాంత్, డిఐజిలు కోయప్రవీణ్, సెంథిల్‌కుమార్, సత్యయేసుబాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, ఎస్‌పిలు విక్రాంత్ పాటిల్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, కృష్ణకాంత్, మణికంఠ చందవోలు, దేవరాజ్, ధీరజ్ కును బిల్లి, దీపికా పాటిల్, ట్రైనీ ఐపిఎస్‌లు, అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్ పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి టి.జి.భరత్



నన్నూరు టోల్‌గేట్ వద్ద ప్రధాని సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సిరి, ఇతర ఉన్నతాధికారులు



జిల్లా అధికారులకు సూచనలు చేస్తున్న అడిషనల్ డిజి మధుసూదన్‌రెడ్డి

అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలి

- ఆర్‌టిసి అద్దె బస్సులు నిలిపేసి ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆర్‌టిసిలో పనిచేస్తున్న అద్దె బస్సు కార్మికులకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. అద్దెబస్ డ్రైవర్ పై జరిగిన దాడికి నిరసనగా జిల్లా అంతటా సమ్మె చేసి నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ డిపోకు చెందిన హైర్ బస్ కడప జిల్లా మైదుకూరు వెళుతున్న సందర్భంలో దువ్వూరు దగ్గర ఇంటిదగ్గర బస్సు ఆపలేదని బస్సు డ్రైవర్ అయిన మహమ్మద్‌పై దాడి చేయగా తలకు బలమైన గాయాలు తగిలాయని అన్నారు. ఇప్పటికే బస్సులో 120 మంది ప్యాసింజర్లు ప్రయాణిస్తుండగా ఎక్కడపడితే అక్కడ ఆపడం ఎలా కుదురుతుందని అన్నారు. అందుకు జీర్ణించుకోలేని డ్రైవర్ మహమ్మద్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్నూలు జిల్లాలో గతంలో ఎమ్మిగనూరు దగ్గర కూడా డ్రైవర్‌పై దాడి చేశారని తెలిపారు. అద్దె బస్సు డ్రైవర్ల పై దాడి చేసిన సందర్భంలో ఆర్‌టిసి యాజమాన్యమే జోక్యం చేసుకొని దాడి చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకునే విధంగా చూడాలని కోరారు. ఆర్‌టిసిలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని తగినన్ని బస్సులు ఏర్పాటుకు చేయాలని కోరారు. దాడి జరిగిన సందర్భంలో వారికి అయ్యే మెడికల్ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు. దాడి జరిగిన సందర్భంగా డ్రైవర్ ఆరు నెలలు పాటు ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం ఉందని, వారికి ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దాడిలో గాయపడిన మహమ్మదుకు రూ.ఐదు లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లానే కాకుండా కడప, అనంతపురం జిల్లాలో కూడా బస్సులు నిలిపి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాబోవు కాలంలో డ్రైవర్లకు రక్షణ కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. హైర్ బస్సు కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య గౌడు, గౌరవ సలహాదారుడు ఎస్. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి యు.శ్రీనివాసులు, జిల్లా నాయకులు రాంబాబు, చెన్నకేశవులు, మద్దిలేటి, మధు, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు రూ.50 వేలివ్వాలి - వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి-పత్తికొండ

అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుగ్గలి మండలం పరిధిలోని ముక్కెళ్ల, మారెళ్ళ, పెండేకల్ గ్రామాలలోని తుగ్గలి మండలం రైతు సంఘం మండల కార్యదర్శి కొండారెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, సహాయ కార్యదర్శి శ్రీరాములు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పత్తి, టమోటా, వేరుశనగ, సజ్జా, కంది తదితర పంటలు ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాని పరిస్థితి ఉందని అన్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలలో అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవని వ్యవసాయ, రెవిన్యూ శాఖల అధికారులపై మండిపడ్డారు. రైతులు నష్టపోతున్నా కనీసం పంట పొలాలను పరిశీలించకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రంగరాజులు, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

సిజెఐపై మతోన్మాద దాడిని ఖండించండి

- ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎ.సుభాన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బీఆర్‌గవాయ్‌పై మత ఉన్మాదుల దాడిని ఖండించాలని ఆవాజ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎస్ఎ.సుభాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు, పి.ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి షరీఫ్ బుధవారం తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ మత ఉన్మాదులు భరితెగించి భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తిపైనే ఓ మత ఉన్మాది షూ విసిరేయడం చాలా దుర్మార్గమన్నారు. భారత దేశ సార్వభౌమత్వాన్ని, రాజ్యాంగాన్ని, ప్రభుత్వాన్ని కాపాడవలసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై మత ఉన్మాది ఈ రకంగా దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఈ దాడిని ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆవాజ్ కమిటీ పేర్కొన్నది. సోమవారం ఉదయం కేసు విచారణ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ తో బిఆర్ గవాయ్ కూడిన ధర్మాసనంలో కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి సిజెఐ పైకి విసరడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన భారత రాజ్యాంగాన్ని, దేశ ప్రజలకు అవమానించినట్లే అని వారు పేర్కొన్నారు. సర్వోన్నత న్యాయమూర్తి అయిన ఆయన పైనే దాడి జరిగినప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. మతోన్మాదం వల్ల ఈ దేశానికి తీవ్రమైన నష్టం కలుగుతుందని, భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం , సోదర భావంతో అన్ని కుల మతాలకు అతీతంగా జీవిస్తున్న ప్రజలలో తమ రాజకీయ ప్రయోజనాల కోసం సంఘ్ పరివారం ఇటువంటి దాడులు చేయడం క్షమించరాని నేరమని, కాబట్టి తక్షణమే రాకేష్ కిషోర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా భద్రతా దళాలు ,సిబ్బంది గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘ్ పరివార్ వ్యాప్తి చేసిన ద్వేషానికి ప్రతిబింబమై ఈ భయంకరమైన సంఘటన అని తెలిపారు. సిజెఐపై జరిగిన దాడిని ఖండించడానికి మాటలు సరిపోవని వారు వివరించారు. ఇప్పటికైనా కుల మత భేదభావన లేకుండా మసులుకోవడానికి దర్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను ప్రజాతంత్ర వాదులు ప్రతిపక్షాలు వామపక్షాలు ఎప్పటికీ తీవ్రంగా ఖండించాయని అన్నారు.



కాటికాపరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎండి ఆనంద్ బాబు

కాటికాపరులంతా ఐక్యమవుదాం


- 4వ తరగతి ఉద్యోగ బతికై ఉద్యమిద్దాం

-ఎండి ఆనంద్ బాబు, ఎస్‌జికెఎస్ రాష్ట్ర కన్వీనర్

ప్రజాశక్తి- వెల్దుర్తి : కాటికాపరులంతా ఐక్యమయి, వత్తిదారులందరినీ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి భృతి కల్పించేదాకా ఉద్యమిద్దామని, స్మశానంలో గుంతలుతీసి పూడ్చే కాల్చే కాటికాపరుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎండి ఆనంద్‌బాబు కోరారు. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని మారెమ్మ దేవాలయంలో కెవిపిఎస్ మండల నాయకులు మధు అధ్యక్షతన కాటికాపరుల సమావేశం నిర్వహించారు. ఎండి ఆనంద్ బాబు, మండల కన్వీనర్ గురిగింజ నాగరాజు మాట్లాడారు. సాంప్రదాయం పేరుతో సమాజం అంటకట్టిన వృత్తిని సామాజిక బాధ్యతగా స్వీకరించి వృత్తిని నిర్వర్తిస్తున్న కాటికాపరులు, పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూనే ఉన్నారన్నారు. ఇప్పటికీ ఈవృత్తికి ప్రభుత్వ గుర్తింపు లేదంటే పాలకులు దానికి ఇచ్చిన ప్రాధాన్యత అర్థమవుతుందన్నారు. వృత్తిని గుర్తించడంతోపాటు వృత్తిదారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని. వృత్తిదారులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి భృతిని కల్పించాలనే లక్ష్యంతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు లాజర్, ప్రభుదాసు, నాగన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -కోడుమూరు



ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న పప్పు శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ఆవరణంలో వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొగుల దస్తగిరి శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బోగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పప్పుశనగ విత్తనాలు మంజూరయ్యాయని, రైతులకు అవసరమైతే ఇంకా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పప్పు శనగ విత్తనాలను 25శాతం సబ్సిడీతో రైతులకు ఇస్తుందన్నారు. ఒక క్వింటాలు పూర్తి ధర రూ.7800 అయితే 25 శాతం సబ్సిడీ రూ.1950 పోను ఒక క్వింటాకు రైతులు కట్టవలసింది రూ.5850 ఇస్తున్నామన్నారు. మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, గోరంట్ల మధు, అయ్యప్ప, పురుషోత్తం రెడ్డి, బలరాం, త్రివేద్, పట్టేకృష్ణ, ఎల్లప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులను రద్దు చేయాలి

-ఐద్వా జిల్లా మహాసభ తీర్మానం -నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

బెల్టుషాపులను రద్దు చేసి, మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఐద్వా 12వ జిల్లా మహాసభల సందర్భంగా మంగళవారం చర్చించి పలు తీర్మానాలు చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం కార్మికకర్షకభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శ్యామల, కె. అరుణ మాట్లాడారు.

తీర్మానాలు: బెల్ట్ షాపులను రద్దు చేయాలని, మద్యం షాపుల సమయాన్ని తగ్గించాలని, చట్టాలు పటిష్టపరిచి అమలు చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు చేసిన వారిపై శిక్షలు కఠిన తరం చేయాలన్నారు. నగరంలోని స్థానిక సమస్యలైన కాలువలు, రోడ్లు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. విద్యా, వైద్యం సామాన్య ప్రజలకు అందేటట్లు చేయాలని, డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఉన్నా పొదుపు రుణాల పై వడ్డీని పొదుపు మహిళ ఖాతాల్లో ప్రతినెల జమ చేయాలన్నారు. ఉపాధి పనులను గ్రామీణ ప్రాంతాల్లో 360 రోజులు పని కల్పిస్తూ పట్టణ ప్రాంతాల్లో కూడా మహిళలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి డ్వాక్రా బజార్లు ఏర్పాటు చేయాలని, రానున్న రోజుల్లో పోరాటాల ద్వారా పైగా నూతన కమిటీ పని చేస్తుందని తెలిపారు.



నూతన కమిటీ ఎన్నిక

35 మందితో ఐద్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలుగా పి. నిర్మల, అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.శ్యామల, కె.అరుణ, కోశాధికారిగా పిఎస్.సుజాత, ముగ్గురు ఉపాధ్యక్షులు, ముగ్గురు సహాయ కార్యదర్శులు, 13 మంది ఆఫీస్ బేరర్లను, 22 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

నేడు కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

కర్నూలు కలెక్టరేట్ : జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం గురువారం జరగనుంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి శ్రీ గణేష్ కుమార్ యాదవ్ ,ఎపిసిసి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, మస్తాన్‌వలి పాల్గొంటారన్నారు.

10న కర్నూలులో జాబ్ మేళా

కర్నూలు కలెక్టరేట్ : ఈనెల 10న కర్నూలులో జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. టెన్త్ నుండి డిగ్రీ కోర్సులు చేసిన వారు జాబ్ మేళాకు హాజరుకావాలని పేర్కొన్నారు.

ఆ ఊరికి దారేది.?

-ముళ్ల కంచె దూరి దాటితేనే ఊరికి - లేదంటే చేరలేం గమ్యానికి .!

-చింతమానుపల్లి - తిమ్మందొడ్డి మధ్య తీరి దారి సమస్య

ప్రజాశక్తి- సి బెళగల్


నాయకులు, అధికారులు ఏళ్లుగా ఇదే దారి గుండా చింత మానుపల్లికి, తిమ్మందొడ్డికి వచ్చి వెళ్తూ ప్రభుత్వ తీరుపై పొగడ్తల ప్రచారాలు హోరెత్తించి తిరిగి వెళ్తున్నారు. ఏళ్లుగా దారి సమస్య తీవ్ర తరమైనదని కళ్ళుండి చూడలేక, నోరు ఉండి మాట్లాడకుండా వెళ్లిపోతుండటం శోచనీయంగా మారింది. గత్యంతరం లేని ప్రజలు, ప్రయాణికులు, విద్యార్థులు, వాహనదారులు ఏళ్లుగా ఇదే ముళ్ల కంచె దారిలో దూరి.. అలానే దాటి వెళ్తే తప్ప అవసరాలు తీరవు... గమ్యం చేరలేమని వాపోతున్నారు. ఈనేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం......

సి బెళగల్ మండల కేంద్రానికి మారుమూల గ్రామాలైన చింతమానుపల్లి 7 కిలోమీటర్లు ఉంటుంది. ఆ గ్రామం మీదుగా కిలోమీటర్ దూరానా తిమ్మందొడ్డి అటు నుండి కర్నూల్ - నాగలదిన్నె రోడ్డులో కలిసి మంత్రాలయం, రాయచూరు, ఎమ్మిగనూరు, నందవరం వంటి ప్రాంతాలకు రాకపోకలు సాగుతున్నాయి. అయితే సి బెళగల్ మండలానికి వచ్చే సరికి ఏ రోడ్డు చూసినా అధ్వన్నా స్థితిలో ఉంది. ఈ పరిస్థితి ఏళ్లుగా మారడం లేదు. బిటి రోడ్డు ఆనవాళ్లు ఏమాత్రం కానరాక మట్టి రోడ్లు ఉన్నా.. ఎగుడు దిగుడు రోడ్లు కావడం, ఇరుకు రోడ్లలో అతి కష్టంగా ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ గ్రామాలు సిబెళగల్ మండల కేంద్రానికి అవసరాల నిమిత్తం రావాలన్నా.. వెళ్లాలన్నా వేరే దారి లేదు. కొందరు తప్పని పరిస్థితులలో సుదూర గ్రామాలు సంఘాల, పలుకుదొడ్డి మీదుగా వెళ్లాల్సి వస్తుంది. ప్రస్తుతం ఆ దారి కూడా దుర్భరంగా మారింది. మరమ్మత్తులు కూడా నత్తనడకన సాగుతుండటం, అగమ్యగోచరంగా దారులు దర్శనమిస్తున్నాయి.



ఈ దారిన పోయేదెలా ?


మా గ్రామానికి దారి చూపండి: కొండన్న తిమ్మందొడ్డి



మా బాల్య దశలో నుండి మా గ్రామానికి బిటి రోడ్డు లేదు.. మట్టి రోడ్డు ద్వారానే మండల కేంద్రానికి వెళ్తూ అవసరాలు తీర్చుకోంటున్నాం. ప్రస్తుతం ఆ మట్టి రోడ్డు కూడా వెళ్ళుటకు వీలుగా లేక ఆనవాళు కానరాని స్థితిలో ఉన్నా పట్టించుకునే వారు లేదు.

వృద్ధుల, గర్భిణీల ప్రయాణ వెతలు వర్ణనాతీతం


వరలక్ష్మి చింతమాను పల్లి




మా గ్రామానికి వెళ్లాలన్నా, తిరిగి రావాలన్నా ప్రయాణం నరక యాతనే.. అదే వృద్ధులు గర్భిణీలు, బాలింతలు ఆటోల్లో, బైకులలో ఆసుపత్రులకు వెళ్ళాలంటే వెతలు వర్ణనాతీతం. పట్టించుకొనే నాథుడు లేడు.

అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడాలి

జె మోహన్ సిపిఎం ప్రాంతీయ నాయకులు



ప్రజల, విద్యార్థుల, ప్రయాణికుల అవసరాల ను దృష్టిలో ఉంచుకొని రోడ్ల దుస్థితిపై ఎన్నో మార్చ్ ర్యాలీలు, ధర్నాలు చేశాం. వినతులు ఇచ్చాం. అధి కారులు, నాయకులు నిర్లక్ష్యం వీడాలి. వెంటనే బిటి రోడ్డు వేయాలి.



శ్రీమంజీరా హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

శ్రీ మంజీరా హాస్పిటల్‌ను ప్రారంభించిన డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో మంజీరా హాస్పిటల్‌ను సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్ శర్మ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్లు వసీం, విజయలక్ష్మి, సౌజన్య, శ్రీహరి, నెమలి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ అర్చన మాట్లాడుతూ 24 గంటలు ఆర్థోపెడిక్ సర్వీసెస్లు అన్ని ఎమర్జెన్సీ కేసులు చూస్తామన్నారు. అంతేకాకుండా హాస్పిటల్లో ప్రముఖ వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు మన హాస్పిటల్ కి వచ్చి మంచి వైద్యాన్ని పొందాలన్నారు. ఎండి ప్రసాద్ మాట్లాడుతూ మా హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉందన్నారు. ప్రజలు మంజీరా హాస్పిటల్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. డాక్టర్లు ,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



హోమ్ హెల్త్‌కేర్ సేవలను ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు, మహేశ్వర్‌రెడ్డి

మెడికవర్ హోమ్ హెల్త్‌కేర్ సేవల ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మెడికవర్ హాస్పిటల్స్ కర్నూల్ ఆధ్వర్యంలో హోమ్ హెల్త్‌కేర్ సేవలను జిజిహెచ్ కర్నూలు సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫరుల్లా ప్రారంభించారు. డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణలో ముందంజలో నిలుస్తోందన్నారను. ఇప్పుడు ఇంటి వద్దే అందుబాటులో ఉండే ఈ హెల్త్‌కేర్ సేవల ద్వారా రోగులకు తక్షణ వైద్య సహాయం అందుతుందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ కర్నూల్ సెంటర్‌హెడ్ వై. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మా హాస్పిటల్ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ హోమ్ హెల్త్‌కేర్ సదు పాయం ద్వారా శాంపిల్ కలెక్షన్, కేర్‌టేకర్, నర్సింగ్, డాక్టర్ విజిట్, హెల్త్ చెకప్ ప్యాకేజీలు, మెడిసిన్ డెలివరీ, ఫిజియోథెరపీ, టెలికన్సల్టేషన్ అంబులెన్స్ సేవలు హౌస్ కీపింగ్ సేవలు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మావద్ద అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స అందిస్తూ సరైన సమయంలోసరైన వైద్యం, అత్యాధునిక సదుపాయాలతో మన మెడికవర్ హాస్పిటల్స్ 24/7 అందుబాటులో ఉంతుందన్నారు. ప్రజలు 040 6833 4455 నంబర్‌కి కాల్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

శాస్త్రీయ తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమం, నూనెగింజల మిషన్ ఎన్‌బిహెచ్‌ఎం ఆధ్వర్యంలో బుధవారం బనవాసి వ్యవసాయ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. ఎంపిక చేసిన 30 మంది రైతులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా నంద్యాల ఆర్‌ఎఆర్‌ఎస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం.జాన్సన్ పాల్గొని తేనెటీగల పెంపకం ప్రాధాన్యత, పంటల పరాగసంపర్కంలో వాటి పాత్ర, తేనె ఉత్పత్తి ద్వారా రైతులు పొందగలిగే అదనపు ఆదాయం గురించి వివరించారు. బనవాసి కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ... తేనెటీగల శాస్త్రీయ పెంపకం ద్వారా నూనెగింజల పంటల ఉత్పాదకత పెరుగుతుందని, రైతులు లాభదాయకమైన పంటలతో పాటు పర్యావరణ సమతుల్యతను కూడా కాపాడగలరని తెలిపారు. బనవాసి కెవికె సమన్వయకర్త డాక్టర్ బి.సహదేవ రెడ్డి, డాక్టర్ కె.అశోక్ కుమార్, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ పి.సుజాతమ్మ, శివశంకర్, డాక్టర్ ఎన్.మల్లికార్జున రావు, వి.రమేష్ పాల్గొన్నారు.

ఉన్నత విద్యపై సమీక్షలో ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



సమావేశంలో ఎమ్మెల్యే బీవీ

తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉన్నత విద్యపై సమీక్షకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఉన్నత విద్యకు సంబంధించి నిధుల కేటాయింపులు, వాటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధిక ఓల్టేజ్ విద్యుత్ బిల్లు చెల్లించడంలో ఆలస్యం చేయడం వల్ల రూ.14.33 కోట్లు కోల్పోవాల్సి వచ్చిందనే 2018లో వచ్చిన కాగ్ నివేదికపై కమిటీ చర్చించిందని బీవీ తెలిపారు.

దాడి కేసులో నిందితులకు జైలు, జరిమానా

- ఎస్ఐ శ్రీనివాసులు

ప్రజాశక్తి - చిప్పగిరి


జైలు శిక్ష పడిన నిందితులు

దాడి కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఆదోని అసిస్టెంట్ సెషన్ జడ్జి జి.యజ్ఞ నారాయణ తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. మండలంలోని బంటనహల్ గ్రామానికి చెందిన ధనుంజయ రెడ్డి ఫిర్యాదు మేరకు అతని అన్న చిన్న బసిరెడ్డి, చిన్న బసిరెడ్డి కుమారుడు భూపాల్ రెడ్డికి ఇంటి స్థలం విషయంలో మనస్పర్థలు ఉన్నాయని తెలిపారు. జులై 26, 2016న చిన్న బసిరెడ్డి, భూపాల్ రెడ్డిలు ధనుంజయ రెడ్డిని వారి పొలం దగ్గర కొడవలితో దాడి చేయగా గాయాలయ్యాయని చెప్పారు. ధనుంజయ రెడ్డి చిప్పగిరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణానంతరం ఆదోని అసిస్టెంట్ సెషన్ జడ్జి జి.యజ్ఞ నారాయణ మొదటి నిందితునికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా, రెండో నిందితునికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ కేసును కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోతిలాల్ నాయక్ వాదనలు వినిపించారు.

విద్యుత్ ఈఈ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆదోని


ఈఈని సన్మానిస్తున్న ఎడిఇ పురుషోత్తం

విద్యుత్ శాఖ ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా చెన్నూరు రామ్మోహన్ బుధవారం ఆదోని విద్యుత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఆయనను పూలమాల వేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలు ఒరిగినా, తీగలు తెగినా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. వినియోగదారులకు అందుబాటులో ఉండాలన్నారు. పాత బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టి నెలవారీ లక్ష్యాన్ని పూర్తి చేసి సంస్థ పురోగతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఎడిఇ పురుషోత్తం, సంతోష్ ఉన్నారు.

నేటి నుంచి రాయితీ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - ఆలూరు

రాయితీ పప్పు శనగ విత్తనాలను గురువారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు ఎడిఎ చెంగల రాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పప్పు శనగ విత్తనాలు రూ.7,800 ఉండగా 25 శాతం రాయితీతో రూ.5,850గా నిర్ణయించినట్లు తెలిపారు. ఎకరాకు 20 కిలోల బస్తాలు 2, రెండెకరాలకు 4 బస్తాలు, రెండున్నర ఎకరాలకు 5 బస్తాలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

- టిడిపి రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జీ బీద రవిచంద్ర

ప్రజాశక్తి - ఆలూరు

గత 30 ఏళ్లుగా నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమన్వయ లోపంతో జెండా ఎగుర వేయలేకపోయామని, ఆలూరు నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం తెస్తామని టిడిపి నాయకులు తెలిపారు. బుధవారం ఆలూరులోని ఇబ్రహీం ఫంక్షన్ హాలులో టిడిపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆలూరులో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జీ బీద రవిచంద్ర, ఎంపీ బస్తిపాటి నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ.శ్యాం కుమార్, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ మాట్లాడారు. నియోజకవర్గంలో టిడిపికి కంచుకోటగా ఉన్నా నాయకుల్లో, కార్యకర్తల్లో మాత్రం నిరాశ ఉండేదని, ఈ సమస్యతోనే ఆలూరులో టిడిపి జెండా ఎగురలేదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, శ్రీనివాస్ యాదవ్ నిర్ణయం మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా జ్యోతిని నియమించినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని వైకుంఠం జ్యోతి తెలిపారు. మల్లికార్జున యాదవ్, రామచంద్ర నాయుడు, బిల్లేకల్ వెంకటేష్, కురువ నాగరాజు, విజయ్ భాస్కర్, మనేకుర్తి రాజశేఖర్, అశోక్, శ్రీధర్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మాజీ ఎంపిటిసికి బుట్టా పరామర్శ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని పెద్దమర్రివీడు గ్రామంలో అనారోగ్యానికి గురైన మాజీ ఎంపిటిసి శంకర రెడ్డిని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక బుధవారం పరామర్శించారు. ఆయన అడిగి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని జాగ్రత్తలు పాటించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలోని 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ'లో పాల్గొన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కెఆర్.మురహరి రెడ్డి, గోనెగండ్ల మండల అధ్యక్షులు కెవి.కృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బందే నవాజ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు, రాష్ట్ర సాంస్కృతిక విభాగ నాయకులు కాశీ విశ్వనాథ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చికెన్ రాజా, అల్లా బకాష్, అగ్రహార సర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి జైపాల్ రెడ్డి, పెద్దమర్రివీడు నాయకులు నరసన్న ఆచారి పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న బుట్టా రేణుక, వైసిపి నాయకులు

అధికారులు కళ్లు తెరవాలి

- మున్సిపల్ కౌన్సిలర్ నిరసన

ప్రజాశక్తి - ఆదోని

తమ వార్డులో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టడం లేదని, అధికారులు కళ్లు తెరవాలని 16వ వార్డు కౌన్సిలర్ హసీనా బేగం అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఆ వార్డు మహిళలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యాలయంలో ఉన్న చైర్మన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ, డిప్యూటీ ఇంజినీర్ చలపతి వారి వద్దకు చేరుకున్నారు. కౌన్సిలర్ భర్త ఇబ్రహీం మాట్లాడుతూ... కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 16వ వార్డు పరిధిలోని కోడల్ పేట ప్రాంతంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. రూ.45 లక్షలు మంజూరయ్యాయని, సిమెంట్ రోడ్లు వేయిస్తామని చెబుతూనే ఉన్నారని, తమ వార్డు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి ఎన్నుకొని పెద్ద తప్పు చేశామని వాపోయారు. ఇటీవల కురిసిన వర్షానికి వరద నీరు ఇళ్లలో చేరి నష్టం వాటిల్లిందని, సహాయక చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ... అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపడం లేదని తెలిపారు. టెక్నికల్ సమస్యలు ఉన్నాయని నచ్చజెప్పారు. త్వరలోనే పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని డిఇ చలపతి రెడ్డి హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ నరసింహులు వారికి సముదాయించి ఆందోళన విరమింపజేశారు.


అధికారులతో వాగ్వాదం చేస్తున్న కౌన్సిలర్ భర్త ఇబ్రహీం

బాలిక విద్య, బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - దేవనకొండ

[illegible] అవగాహన కల్పించినట్లు ఐసిడిఎస్ సిడిపిఒ మద్దమ్మ తెలిపారు. బుధవారం దేవనకొండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సిడిపిఒ మద్దమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివలింగమ్మలు బాలికలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆడపిల్లల చదువు, లైంగిక వేధింపుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు 3వ అంగన్వాడి కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ ఆహార మాసోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతం చేశారు. చిన్నారుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతపై బాలింతలకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ సునీత, సూపర్‌వైజర్లు చందన, షాహినా బేగం పాల్గొన్నారు.


బాలికలతో మాట్లాడుతున్న సిడిపిఒ మద్దమ్మ

సిజెఐపై దాడి అమానుషం

- ఎమ్మిగనూరులో న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై న్యాయవాది కిషోర్ దాడికి యత్నించడం అమానుషమని ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా విమర్శించారు. సిజెఐపై దాడికి నిరసనగా బుధవారం సోమప్ప సర్కిల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది సిజెఐ గవాయ్‌పై జరిగిన దాడి మాత్రమే కాదని, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలని తెలిపారు. న్యాయమూర్తి మత గురువు కాదని, న్యాయవ్యవస్థ ఏకైక లక్ష్యం చట్టాన్ని కాపాడడమేనని చెప్పారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్, వాల్మీకి రామకృష్ణ నాయుడు, మురళీ కృష్ణ, ఓ.నారాయణ, ఉప్పర రంగనాథ్, ఏసోబు, నాగన్న, పార్లపల్లి మల్లికార్జున, బోయ శ్రీనివాసులు నాయుడు, మహబూబ్ బాష, కె.మల్లికార్జున, ఇర్షద్ అహ్మద్, రమణ (సామ్యేల్), తవాబ్, గౌడ్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడారు. సిజెఐ గవాయ్‌పై దాడి అమానుషమని తెలిపారు. నిందితుని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మతోన్మాద శక్తుల కుట్రలపై ప్రజలు అప్రమత్తం కావాలని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ఒక్కటిగా నిలవాలని కోరారు.



నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

నేటి నుంచి ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

- పీడీ జాకీర్ హుస్సేన్

ప్రజాశక్తి - గోనెగండ్ల



గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం నుంచి రెండు రోజులపాటు (10, 11న) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల పీడీ ఎస్.జాకీర్ హుస్సేన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు అథ్లెటిక్స్, వాలీబాల్, షటిల్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడలు స్ఫూర్తిని పెంపొందింపజేసి మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని చెప్పారు. ఎంపిడిఒ మణి మంజరి, ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ హాజరుకానున్నట్లు తెలిపారు.

వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఫయాజ్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని



తనను వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందని ఆదోని మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి ఏర్పడినప్పటి నుంచి తానొక విద్యార్థి నాయకునిగా ప్రారంభించి, జిల్లా, రాష్ట్రస్థాయిలో విద్యార్థి విభాగంలో చురుకైన పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆదోని మున్సిపల్ కౌన్సిలర్‌గా, జెసిఎస్ టౌన్ కన్వీనర్‌గా, కింద స్థాయి నుంచి ఉద్యమాలు చేస్తూ ప్రజలతో మమేకమైనట్లు చెప్పారు.

IN THE COURT OF THE IVth ADDL Dt. JUDGE : Kurnool.
A.S.No.26/2024

B.Veeranna (died) his LRs
B. Ganganna and Others. ....Appelants
-Vs-
K. Veeraiah and anothers. ...Respondents

2వ రెస్పాండెంట్ కు అప్పీలు నోటీసు

బి.రామేశ్వరి భర్త లేటు బి.మాధవస్వామి,
ఇంటి నెంబర్ 6/63ఎ, తెలుగువీధి, కర్నూలు సిటి.

పై నెంబర్ అప్పీలు లో అప్పిలెంట్లు 18.03.24వ తేదీన ఓ.ఎస్.నెం.287/2016 ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కర్నూలు వారి తీర్పుపైన అప్పిలెంట్లు (వాదులు) పై కోర్టులో అప్పీలు దాఖలు చేసినారు. ఇందుపైన 2వ రెస్పాండెంట్ అయిన నీవు 10-11-2025వ తేదీన పగలు 10:30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపగలరు లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

సయ్యద్ ఎండి మీర్ షా ఖాద్రి,
గోపాల్ శెట్టి,
అప్పిలెంట్లపరం అడ్వకేట్లు, కర్నూలు

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): ADONI
I.P.No. 16/2025

Between:
బాషా, తండ్రి పేరు : పింజారి సాయబన్న, వయస్సు : 29 సంవత్సరాలు, ఇంటి నెం : 10-196-1, రాజ్ నగర్, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. ...పిటిషనర్

// వర్సెస్ //

1. వెంకట్ రెడ్డి, తండ్రి పేరు : Not Know, వయసు: 40 సంవత్సరాలు, వ్యాపారం, నాగర కాణిమే, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం. 7019741442.
2. దేవరాజ్, తండ్రి పేరు : Not Know, వయసు : 42 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం.8142546439.
3. భీమ, తండ్రి పేరు : Not Know, వయసు : 38 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం. 6363530070.
4. యశ్వంత్, తండ్రి పేరు : Not Know, వయసు : 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 9121508682.
5. మంజునాథ్, తండ్రి పేరు : Not Know, వయసు : 41 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా సెల్ నం. 7893483721.
6. తిమ్మప్ప, తండ్రి పేరు : Not Know, వయసు : 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం.9019113670.
7. వీరేశ్, తండ్రి పేరు : Not Know, వయసు : 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా సెల్ నం.9885876011.
8. దాదా, తండ్రి పేరు : Not Know, వయసు : 39 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా సెల్ నం.9632074159.
9. షహీద్, తండ్రి పేరు : Not Know, వయసు : 38 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా సెల్ నం.8106373239.
10. హుసేని, తండ్రి పేరు : Not Know, వయసు : 39 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం.9121519014.
11. చింగి, తండ్రి పేరు : Not Know, వయసు : 36 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా సెల్ నం.7032967093.
12. సాయిబాషా, తండ్రి పేరు : Not Know, వయసు : 37 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 9676653195.
13. హరూన్, తండ్రి పేరు : Not Know, వయసు : 36 సంవత్సరాలు, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 9985226563.
14. గూడు, తండ్రి పేరు : Not Know, వయసు : 38 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం.8008283495.
15. నాగరాజు, తండ్రి పేరు : Not Know, వయసు : 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 8309315852.
16. రమిజా, తండ్రి పేరు : Not Know, వయసు : 40 సంవత్సరాలు, గృహిణి, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 9964447480.
17. శశమ్మ, తండ్రి పేరు : Not Know, వయసు : 42 సంవత్సరాలు, గృహిణి, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 9030175223.
18. మహబాషా, తండ్రి పేరు తెలియదు, హిందూ, వయసు సుమారు 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా నివాసి, సెల్ నం. 6302979760.
19. శేక్షావలి, తండ్రి పేరు : Not Know, వయసు 36 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం. 8660620937.
20. పి. చింగి, తండ్రి పేరు Not Know, వయసు 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం.7032819980.
21. రాజా, తండ్రి పేరు : Not Know, వయసు సుమారు 39 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంది మండలం, కర్నూలు జిల్లా నివాసి, సెల్ నం.9959601574.
22. దీపిక, తండ్రి పేరు : Not Know, వయసు సుమారు 30 సంవత్సరాలు, గృహిణి, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా నివాసి, సెల్ నం. 8790529480.
23. సుబాని, తండ్రి పేరు : Not Know, వయసు 32 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం. 9573934203.
24. మహబాషా, తండ్రి పేరు : Not Know, వయసు 34 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం. 9573731984.
25. సాయిబాబు, తండ్రి పేరు: Not Know వయసు 35 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం.9052737458.
26. మబూలీ, తండ్రి పేరు: Not Know, వయసు 36 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా, సెల్ నం.9908552743.
27. ఇనాయత్, తండ్రి పేరు : Not Know, వయసు 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా నివాసి, సెల్ నం.9989851644.
28. జిక్రియా, తండ్రి పేరు : Not Know, వయసు 30 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా. సెల్ నం.7799674325.
29. అసద్, తండ్రి పేరు : Not Know, వయసు 29 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా నివాసి, సెల్ నం.8897125581.
30. రియాజ్, తండ్రి పేరు : Not Know, వయసు 40 సంవత్సరాలు, వ్యాపారం, హోలగుంద, హోలగుంద మండలం, కర్నూలు జిల్లా నివాసి, సెల్ నం. 9989147728. ...రెస్పాండెంట్స్

జనరల్ నోటీస్ టు పబ్లిక్

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయ యడమేమనగా పైన తెలిపిన పిటిషనర్ అయిన బాషా గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆదోనిలో పైన కనపరిచిన రెస్పాండెంట్స్ పై దివాలా దావా దాఖలు చేసియున్నారు. కావునా ఎవరికైనా ఇందుపైకి ఆక్షేపణలు మరియు అభ్యంతరములు గాని ఉన్న యడల తేది:10-10-2025న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వయంగా కాని వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును ఎవ్వరూ హాజరు కాని యడల పై కోర్టు వారు కేసును పిటిషనర్/దివాలదారుని పరముగా తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //


వాయిదా తేది:10-10-2025

పి.హుస్సేన్ సాని,
సయ్యద్ ఖుద్రతుల్లా ఖాద్రీ,
పిటిషనర్ తరపున న్యాయవాదులు, ఆదోని-518301
సెల్ : 9346807746

రామలింగేశ్వర స్వామి దేవాలయానికి విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప రూ.72 నగదు ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తిక్కయ్య, పూజారప్ప మాట్లాడారు. ఆలయంలో స్వామివారి నూతన శివలింగం కోసం దాతల నుంచి విరాళం సేకరిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు గ్రామ పెద్దలు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప రూ.72 వేల నగదును అందజేసినట్లు చెప్పారు. ఆలయ కమిటీ సభ్యులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, దాతను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కౌతాళం పట్టణ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, చంద్రశేఖర్ స్వామి, నవీన్ స్వామి, మంజునాథ, సిద్ధు, కోడిగుడ్ల రామాంజనేయ, భీమయ్య, పూగి నాగప్ప, సోమశేఖర్, సూగూరప్ప, చంద్రప్ప, బసవరాజు ఉన్నారు.


విరాళం అందజేస్తున్న చెన్నబసప్ప

కింద పడి ఎద్దు మృతి

ప్రజాశక్తి - నందవరం



గ్రామంలో ఎద్దు ఉన్నట్టుండి కింద పడి మృతి చెందింది. రైతు దేవల్ల హనుమంతు మాట్లాడుతూ... బుధవారం ఉదయం పొలం పనుల కోసం రెండు ఎద్దులను తీసుకుని పొలానికి బయల్దేరామని, మార్గ మధ్యంలో ఎద్దు ఉన్నట్టుండి కింద పడిపోయిందని తెలిపారు. అక్కడున్న వ్యక్తుల సహాయంతో ఎద్దును లేపినా లేవలేదని, ఎద్దు నిమిషాల వ్యవధిలోనే మరణించిందని చెప్పారు. రూ.70 వేల ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు పెట్టుకున్నారు. సంవత్సరాలుగా ఎద్దును చాలా ప్రేమగా పెంచుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన ఎద్దును పూడ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించే సహాయం చేయాలని కోరారు.

మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన అవసరమని కెరియర్స్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ కె.జనార్ధన్ రాజు తెలిపారు. బుధవారం మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎర్రకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు గౌసియా బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల భయం వదలాలని, ఫలితాలు తక్కువ వచ్చాయని ఆందోళన చెందకూడదని తెలిపారు. గణితం, ఇంగ్లీష్, ఇతర సబ్జెక్టుల విషయంలో మార్కులు తక్కువ వచ్చాయని బాధ పడకూడదన్నారు. పద్ధతి ప్రకారం చదివితే విజయం సొంతమవుతుందని తెలిపారు. మార్కులు తక్కువ వచ్చాయని చెడు ఆలోచనలు మెదడులో ఉంచుకోకూడదన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

గుండె వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దు

- ఫిజిషియన్లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సైఫుల్లా

ప్రజాశక్తి - ఆదోని

గుండెకు సంబంధించిన రుగ్మతలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని ఫిజిషియన్లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సైఫుల్లా తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టణంలోని సీనియర్ ఫిజిషియన్లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సైఫుల్లా పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జీవన్ సింగ్ వైద్య పరీక్షలకు వచ్చిన కార్మికులకు ఒపి చీటీలను రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సైఫుల్లా, కార్యదర్శి మేఘనాథ్ రెడ్డి మాట్లాడారు. ఆదోని రోటరీ క్లబ్ తుంగభద్ర జోన్-5 ఆధ్వర్యంలో ఉచిత గుండె, డయాబెటిస్ వ్యాధి పరీక్ష శిబిరం నిర్వహించామని తెలిపారు. సామాజిక సేవలో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్య శిబిరంలో 168 మంది మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు, టుడికో, హిమోగ్లోబిన్, క్రియాటిన్, కొలెస్ట్రాల్, యూరిక్ యాసిడ్, థైరాయిడ్, షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛతగా తీర్చిదిద్దేందుకు పని చేస్తున్న కార్మికుల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో ఆరోగ్య సమస్యలను తెలిపి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు చెప్పారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్మన్ సిహెచ్.లోకేశ్వరి హాజరయ్యారు. అంతకుముందు ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, రెవెన్యూ అధికారి నాసిర్ హుస్సేన్, మెడికల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ సభ్యులు సోమశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, భరత్ షా, రఘునాథ్ రెడ్డి, హితేష్, వికాస్ జైన్, హుస్సేన్ బాష పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


రెసిడెన్సీని ప్రారంభిస్తున్న ప్రదీప్ రెడ్డి

రాయరభీమా రెసిడెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి - మంత్రాలయం

వైస్ ఎంపిపి, వైసిపి నాయకులు పులికుక్క రాఘవేంద్ర నూతనంగా నిర్మించిన రాయరభీమా రెసిడెన్సీ లాడ్జిని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. లాడ్జి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని రాంపురం రెడ్డి సోదరులను వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర ఆహ్వానించగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు జి.భీమారెడ్డితో కలిసి లాడ్జిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రదీప్ రెడ్డికి, ఇతర వైసిపి శ్రేణులకు శాలువాలతో సన్మానించారు. ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి ఎంపిటిసి జి.వెంకటేష్ శెట్టి, వార్డు సభ్యులు రామాంజనేయులు, వైసిపి నాయకులు కురువ మల్లికార్జున, శివ కుమార్, జనార్ధన్ రెడ్డి, జగదీష్ స్వామి, వికెసి రఘు, పి.రాము, బొజ్జప్ప, జక్కయ్య, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులోనిమహాత్మ గాంధీ బ్లడ్ సెంటర్‌లో కనకవీడు పేట భారత మాజీ సైనికుడు కీర్తిశేషులు మనోహర్ ఆర్మీ 4వ వర్ధంతి సందర్భంగా బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. నాలుగేళ్లుగా మనోహర్ తల్లిదండ్రులు, స్నేహితులు కనకవీడు పేట గ్రామస్తుల సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నారు. తిరుమల్, రాము, రవి, రమేష్, రామాంజినేయులు, తిరుమలేష్, శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ విశ్వకాంత్, సుభాష్ ప్రోత్సాహం అందించారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్షునికి మాతృ వియోగం

ప్రజాశక్తి - కోసిగి

టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, సినీ నటుడు, నిర్మాత, దర్శకులు ఎస్వీ.మంజునాథ్ తల్లి ఎస్వీ.లక్ష్మిదేవమ్మ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోదరులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు, మంచాల సొసైటీ ఛైర్మన్ ఎన్.రామకృష్ణా రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మాధవరం ఎం.రాజశేఖర్ రెడ్డి మండలంలోని సాతనూరు గ్రామం చేరుకుని ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మంజునాథ్‌కు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, జంపాపురం కృష్ణారెడ్డి, భూంపల్లి నరసింహులు, జంపాపురం నరసింహారెడ్డి, సాతనూరు ఉలిగయ్య, సల్మాన్ రాజు, నీలకంఠ, పవన్ కుమార్, వీరారెడ్డి ఉన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) :: ఆదోని
I.P. No. 13/2025

Between:
వై. మధుసూధన్ S/o వై. సత్యనారాయణ, వయస్సు 34 సంవత్సరాలు, వ్యాపారం, నివాసం ఇంటి నెం. 5/263/3, 2-518301, కర్నూలు జిల్లా. .... **పిటీషనర్**
V/s.
1. రజ్వాడి జమీల్ అహమ్మద్ S/o. రజ్వాడీ అబ్దుల్ ఖాదర్, వయస్సు 46 సం॥లు, నివాసం ఇంటి నెం.14/233, ఖాజీపుర స్ట్రీట్, ఆదోని, కర్నూలు జిల్లా.
2. శివ కుమార్ కామ S/o విశ్వనాథ్ కామలే, వయస్సు 33 సం॥లు, నివాసం ఇంటి నెం.5/294, కిల్చినపేట, ఆదోని, కర్నూలు జిల్లా.
3. ఎల్. వసంత్ రాజ్ S/o ఎల్. మల్లయ్య, వయస్సు 40 సం॥లు, నివాసం బాబా గార్డెన్ దగ్గర, సి. మల్లికార్జున విద్యాలయ వెనుక, ఆదోని, కర్నూలు జిల్లా.
4. సోమసోలె విజయ్ S/o ఎస్. విఠల్ రావు, వయస్సు 40 సం॥లు, నివాసం ఇంటి నెం.2/7, తాయమ్మ గుడి దగ్గర, ఆదోని, కర్నూలు జిల్లా.
5. అరుణ్ S/o not known, వయస్సు 33 సం॥లు, C/o. నీలకంఠేశ్వర వెబ్-వరల్డ్, వెంకన్నపేట, చిన్న మార్కెట్ దగ్గర, ఆదోని, కర్నూలు జిల్లా.
6. వై.పి. కళాసాగర్ S/o వై.పి. నాగరాజు, వయస్సు 38 సం॥లు, నివాసం అంబేడ్కర్ నగర్, ఆదోని, కర్నూలు జిల్లా.
7. ఇసాని వెంకట రెడ్డి S/o not known, వయస్సు 58 సం॥లు, నివాసం పార్క్ దగ్గర, కిడ్డీస్ స్కూల్ దగ్గర, హౌసింగ్ బోర్డ్ కాలని, ఆదోని, కర్నూలు జిల్లా.
8. రఘు, S/o not known, వయస్సు 36 సం॥లు, లెక్చరర్, C/o సాయి జూనియర్ కాలేజ్, ఆదోని, కర్నూలు జిల్లా.
9. వై.పి. రామకృష్ణ S/o వై.పి. సత్యనారాయణ, వయస్సు 37 సం॥లు, నివాసం ఇంటి నెం.5-262-3-A, సదాశివపేట, ఆదోని, కర్నూలు జిల్లా.
10. ఎ. క్రిష్ణారావు, S/o ఎ. తుకారామ్, వయస్సు 58 సం॥లు, నివాసం ఇంటి నెం (3/215) / 2 సదాశివ పేట, ఆదోని, కర్నూలు జిల్లా.
11. ది మేనేజర్, శ్రీరామ ఫైనాన్స్, సెంట్రల్ బ్యాంక్ మేడపైన, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా, మాధవరం రోడ్, ఆదోని, కర్నూలు జిల్లా.
12. సంగిపోగు రవీంద్ర, S/o not known, వయస్సు 36 సం॥లు, నివాసం ఇస్వీ గ్రామం, ఆదోని మండలం, కర్నూలు జిల్లా.
13. ఓ.నూర్, S/o not known, వయస్సు 38 సం॥లు, C/oఫేమస్ టైలర్, పి.ఎన్. రోడ్, ఆదోని, కర్నూలు జిల్లా.
14. వి. సోమశేఖర్, S/o not known, వయస్సు 40 సం॥లు, నివాసం హనుమాన్ నగర్, ఆదోని, కర్నూలు జిల్లా. .... **రెస్పాండెంట్స్**

జనరల్ నోటీస్ టు పబ్లిక్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయ డమేమనగా పైన తెలిపిన పిటిషనర్ అయిన వై. మధుసూధన్, గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఆదోనిలో పైన కనపరచిన రెస్పాండెంట్స్ పై దివాలా దావా దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా ఇందు పైకి ఆక్షేపణలుగాని మరియు అభ్యంతరములుగాని వున్న యెడల తేది: 30-10-2025 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు ముందు స్వయంగా గాని వకీలు ద్వారా గాని కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపవచ్చును, ఎవ్వరూ హాజరు కాని యెడల పై కోర్టు వారు కేసును పిటిషనర్/దివాలాదారుని పరముగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-10-2025

శ్రీ ఎస్. అంజనప్ప,
శ్రీ బి. విజయ శేఖర్,
పిటిషనర్ తరపు అడ్వొకేట్స్
ఆదోని-518301. మొబైల్ నెం : 9949779449